# అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించిన చైర్పర్సన్ సామినేని సుజాత



మధిర మార్చి 6, వుదయం ప్రతినిధి. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు.పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణంను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకు గాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటీలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు నిర్వహించాలని ఆమె కోరారు.అనంతరం డి ఈ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పట్టణములో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరాకు మార్గం సుగమం కానున్నదని అన్నారు. కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు.పనులను చేపడుతున్న క్రమంలో విద్యుత్ శాఖతోపాటు మున్సిపల్ శాఖ,టెలికాం, తాగునీటి సరఫరా,ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కేబుల్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ కౌన్సిలర్లు బోడెపుడి రేవతి,నాగార్జున తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, నాయకులు రంగా హనుమంతరావు,పాటిబండ్ల సత్యంబాబు,కర్నాటి రామారావు, మాగం ప్రసాద్,రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్,ఎర్రమదాసు ప్రభాకర్,తలుపులు వెంకటేశ్వర్లు, డేవిడ్ బోడిపుడి గోపి,సామినేని రామనాథం,బుల్లెద్దు రాజేంద్ర, అద్దంకి రవికుమార్,సాలిక సురేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

### రాములమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, లింగాల కమల్ రాజు.



మధిర మార్చి 6, వుదయం ప్రతినిధి,మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం కన్నుమూసారు. ఈ సందర్భంగా శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసం నుంచి స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మాజీ లోక్సభాపక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు తో పాటు కలసి ఆయన పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఆమె పార్థివదేహానికి మాజీ ఎంపీ నామ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం యన్నంశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాములమ్మ మృతి పట్ల నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికపై సర్పంచులకు కార్యదర్శులకు అవగాహన.

### గ్రామాలను అభివృద్ధి చేయడం సర్పంచుల పాలకవర్గం బాధ్యత.
### మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత.



ఖానాపురం, మార్చి 6 (వుదయం ప్రతినిధి):గ్రామాలను అభివృద్ధి చేయడం సర్పంచుల పాలకవర్గం బాధ్యత అని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీల సర్పంచులకు కార్యదర్శిలకు సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధిపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. మార్చి 6 నుంచి 12 వరకు గ్రామాలలోని పచ్చదనం పరిశుభ్రతపై కార్యక్రమాలు నిర్వహిస్తూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా గ్రామాలలోని పెండింగ్లో ఉన్న నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి బిల్డింగులుగాని, పాఠశాల భవనాలుగాని, ఏ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలలో ఉన్న కార్యాలయాలను తక్షణమే పూర్తిచేసే విధంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో చేపడుతారని ఆయా సర్పంచ్లకు కార్యదర్శిలకు ప్రజలకు తెలుపుతూ, ఆరు అంశాలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు. అనంతరం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ముందస్తుగా తాము పాలకవర్గం గ్రామస్తులతో కలిసి చర్చించి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేసే అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్ సర్పంచ్లతో కార్యదర్శులతో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి, 21 గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు

## మధిరలో పోగొట్టుకున్న 60 వేలును బాధితుడికి అప్పగించిన పోలీసులు.



మధిర మార్చి 6, వుదయం ప్రతినిధి.మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర గ్రామానికి చెందిన రావుల అప్పారావు అను వ్యక్తి కోదాడ గ్రామంలో ట్రాక్టర్ ట్రక్ కొనుగోలు చేయుటకు వెళ్తుండగా తనజేబులో ఉన్న 60000 రూపాయలు మధిర లో శాంతి థియేటర్ దగ్గరలో జరిపోయినవి అని పిర్యాదు చేయగా మధిర టౌన్ ఐఓబి డి.రమేష్ వెంటనే స్పందించి సిబ్బంది డి శివ, ఎన్ రమేష్ లను ఆదేశించగా వారు వెంటనే సీసీ కెమెరాలను పరిశీలించి 30నిముషాల సమయం లో బాధితులకు పోగొట్టుకున్న 60000 రూపాయలు డి రమేష్ ఐఓపి మధిర టౌన్ ద్వారా అప్పగించారు. మధిర టౌన్ పరిధిలో ఉన్న సిసి కెమెరాల వలన బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అని రమేష్ తెలియజేసారు. వెంటనే స్పంధిచిన కానిస్టేబుల్ శివ రమేష్ లను రమేష్ ఐఓబి అభినందిచారు మధిర మండల ప్రజలకు మధిర టౌన్ పిఎస్ ఐఓపి సూచనలు ప్రతిఒక్కరు వారి షాప్స్ నివాస గృహలలో అపార్ట్మెంట్ లలో వ్యాపార సముదయాలలో సీసీ కెమెరాలు పెట్టుకొని నేరాలను అదుపు చేయుటకు సహకరించగలరని తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో డి రమేష్ ఐఓపి ఎస్ నవిత ఎస్సై పి ఎన్ సిబ్బంది పాల్గొన్నారు

## సంధ్యారాణి కుటుంబానికి పీఆర్ సేవా సమితిఅండగా!



రాయపర్తి వుదయం ప్రతినిధి:మండలం ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్ర బోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు పిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పిఆర్ సేవా సమితి సభ్యులు మండలంలోని తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు సంధ్యారాణి అనారోగ్య బాధపడుతూ మృతిచెందగా వారికి చిన్న పిల్లలు ఉన్నారని తెలుసుకున్న రాష్ట్ర ముదిరాజ్ నాయకులు సిద్దిపేట మాజీ కౌన్సిలర్ పెసరు రాజన్న ముదిరాజ్ ఆదేశాల మేరకు కొంత ఆర్థిక సహాయం వారి కూతురి పేరు పైన పోస్ట్ ఆఫీస్ లో జమ చేయడం జరిగింది దీనికి సంబంధించి రాష్ట్ర నాయకులు పిఆర్ సేవా సమితి అధ్యక్షుడు పెసరు రాజన్న ముదిరాజ్ , జిల్లా కమిటీ పులిసదానందం సింగారపు రామకృష్ణ అమ్మగారు శ్యామ్ జిర్ర కుమార్ కే లోకేశ్వర్ బోడ కుమార్ అబ్బరమైన రాజు నీల ప్రసాద్ దండు చిరంజీవి చెవ్వ యాకయ్య చెవ్వ కాసినాదం హేమలత కనుకుట్ల మంజుల అశోక్ గుంటుక యాకయ్య జంగిలి నరేష్ ముద్రబోయిన సుధాకర్ అంబటి కుమార్ మహేందర్ సురేష్ చెవ్వ సతీష్ , గ్రామ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ




నారాయణపేట మార్చి 6(వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జాజాపూర్ గ్రామానికి చెందిన ఆవుటి ఉషారాణి వసంత కుమార్ దంపతులు అంగన్వాడి టీచర్ పదో తరగతి 82 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పెన్నులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఆవుటి ఉషారాణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు పదవ తరగతి చాలా కీలకమైనదని మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పదో తరగతి ఉత్తీర్ణులై తమకిష్టమైనటువంటి కోర్సును ఎన్నుకొని జీవితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ప్యాడ్లను పెన్నులను పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ ,భాను ప్రకాష్ ,లక్ష్మణ్, నరసింహ, నర్సింలు, ప్రతాప్, నిర్మల ,శశిరేఖ ,శ్రీదేవి , వెంకటేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ



మధిర,మార్చి 6, వుదయం ప్రతినిధి.మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో శ్రీపాల శెట్టి వెంకట్రావు,సంధ్యారాణి,కుమార్తె యోషిత ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అన్నదాత 14 వార్డ్ కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు,వనమావేణుగోపాలరావు,దాచేపల్లి రాము దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలి


### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట టౌన్ మార్చి 6(వుదయం ప్రతినిధి )అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిల గార్డెన్లో ఆపరేషన్ మెస్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నుండి బయటపడిన మహిళలు, వారి పిల్లలు, బీద మధ్యతరగతి మహిళలు, ఒంటరి మహిళలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారికి స్వయం ఉపాధి పొందడం కోసం సహాయంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 సెంటర్లలో కుట్టు మిషన్ బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ పొందిన సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా, 30 మంది ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మహిళల్లో కొందరు గతంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై విజయం సాధించిన వారికి ఎస్పీ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు. ప్రపంచంలో పురుషులు ఎంతమంది ఉన్నారో దాదాపు అంతే సంఖ్యలో మహిళలు ఉన్నారని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని సూచించారు.మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే చదువు అత్యంత ముఖ్యమని, ప్రతి మహిళ చదువుకుంటే వారి కుటుంబం మాత్రమే కాకుండా తరతరాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, గ్రామాల్లోని కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి పతి గౌడ్, అడిషనల్ పిపి సురేష్, ఓఎంఐఎఫ్ స్టేట్ డైరెక్టర్ డా. బెరిల్ డిసౌజా, ప్రాజెక్టు మేనేజర్ ఏంజెలా దేవిన్, జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ, జోష్, సి డబ్ల్యూ సి చైర్మన్ అశోక్ శ్యామల, యాదయ్య, కమల, సఖి సెంటర్ సభ్యులు క్రాంతి, కవిత, 9వ వార్డు కౌన్సిలర్ మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు
రూరల్ ఎస్సై రాముడు



నారాయణపేట టౌన్ మార్చి 6(వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ఆదేశాల మేరకు నారాయణపేట మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల ఆర్గనైజర్స్తో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై రాముడు లు పోలీస్ స్టేషన్లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో భద్రత పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని మరియు విలువైన ఆభరణాలు ఉంటే బ్యాంకు లాఖరులో ఉంచాలని ఉత్సవాల సమయంలో తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చండూరులో కొత్త బోర్ల ప్రారంభం:

### ప్రజలకు తాగునీటి సమస్యకు పరిష్కారం



చండూరు, మార్చి 06 (వుదయం విలేఖరి) చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ, 3వ మరియు 9వ వార్డుల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొత్త బోర్లను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ బోర్లను శుక్రవారం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ పాల్గొన్నారు.

## చండూరులో “ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక”

### 99 రోజుల కార్యాచరణ ప్రారంభం

చండూరు, మార్చి 06( వుదయం విలేకరి)చండూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం చండూరు పట్టణంలో ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న గెస్ట్ హౌస్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం న్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు ప్రతిరోజూ చేపట్టే కార్యక్రమాలను వివరించారు.మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో దోమల నివారణ కోసం ఫగ్గింగ్ చేయిస్తామని తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా అన్ని వార్డుల్లో బ్లీచింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 06(వుదయం జిల్లా ప్రతినిధి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మహాదేవ్‌పూర్ మండలంలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ లు ఆధ్వర్యంలో ప్రారంభించారు దానిలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణను శుభ్రం చేయడం జరిగింది.మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అధ్యక్షత గ్రామసభ నిర్వహించి ప్రజా పాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యక్రమం గురించి చర్చించికొని గ్రామసమస్యల గురించి మరియు వివిధ ప్రభుత్వ శాఖల యొక్క పథకాల గురించి వివరించడం జరిగింది గ్రామ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అదేక్రమంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం శుభ్రపరచడం జరిగింది అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యాలయంను శుభ్రం చేశారు యుపిఎస్ పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు విద్యార్థుల అందే విద్యా గురించి మధ్యాహ్న భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేగ్లూరు గ్రామంలో సర్పంచ్ ఆకుల రాజయ్యా ఉపసర్పంచ్ సదానంద చారి అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు ఆవరణలో పరిసరాల పరిశుభ్రత చేశారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, నాయకులు పోసాల హరీష్ గడ్డం స్వామి మొహమ్మద్ బిన్ అలీ నయీం ఉద్దీన్ అస్రార్ అహ్మద్ ఖురేషి చీర్లవంచ చంద్రశేఖర్ పడాల మొగిలి, సెగ్గం శేఖర్, తోపాటు పలువురు నాయకులు



# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 06 (వుదయం జిల్లా ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి మండలంలోని ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం మజీద్ ల కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం మహాదేవపూర్ ఉమ్మడి మండల ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం ఒక కోటి 45 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి చిత్రపటానికి నేడు పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మాజీ జెడ్పిటిసి చల్ల తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అస్రార్ ఖురేషి, సుధాకర్, అశోక్, హరీష్, పడాల రాజమౌళి, చంద్రశేఖర్, గడ్డం స్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 10 వరకు మోడల్ స్కూల్ అడ్మిషన్లకు ఆన్లైన్ దరఖాస్తులు

**శంకరపట్నం, వుదయం:**

స్థానిక శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో చదవాలనుకునే విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి అడ్మిషన్ల కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఈనెల 10 వరకు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.అడ్మిషన్ కోసం ఆసక్తి గల విద్యార్థులు www.tgms.telangana.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ అవకాశాన్ని శంకరపట్నం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ కోరారు



# పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## మున్సిపల్ వైస్ -చైర్‌పర్సన్‌గా బాధ్యతల స్వీకరించిన దివ్యా-విద్య సాగర్

**పరకాల మార్చి 6 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏకు దివ్య విద్యాసాగర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమెను ఆశీర్వదిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరి సహకారంతో పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.స్థానిక వార్డ్ సభ్యులు,పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నా యకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.



## విద్యార్థులకు కరాటే శిక్షణ – ఆత్మరక్షణపై అవగాహన

**- కరాటే మాస్టర్ కండ్లకొయ్య లింగం**


**వుదయం, దుబ్బాక (మార్చి 06)**

విద్యార్థుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు కరాటే శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కరాటే మాస్టర్ కండ్లకొయ్య లింగం అన్నారు. గురువారం ప్రభుత్వం కేటాయించిన పద్మనాభుని పల్లి , అందె, వీరారెడ్డిపల్లి, తిమ్మాపూర్ పాఠశాలల విద్యార్థులకు కరాటే శిక్షణ అందించారు.ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు కరాటే ప్రాథమిక కదలికలు, ఆత్మరక్షణ పద్ధతులు, శారీరక దృఢత్వం పెంపొందించే వ్యాయామాలు నేర్పించారు. కరాటే శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని మాస్టర్ లింగం తెలిపారు. పాఠశాలల నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు శారీరక వ్యాయామం మరియు ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా నేర్చుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.




## వివాహ వేడుకకు హాజరైన వీరేష్ రావు

**పరకాల మార్చి 6 (వుదయం ప్రతినిధి):** పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు లోని చెన్న రవీందర్ కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన 22 వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంగిలి వీరేష్‌రావు,తూముల విజయ్, మునిపల్లి శివ ప్రసాద్, నాగేల్లి భరత్, వినయ్,రాకేష్ పలువురు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పెద్ది గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ సర్పంచులు

**ఖానాపురం, మార్చి 6 (వుదయం ప్రతినిధి):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్దిస్వప్న దంపతుల నూతన గృహప్రవేశానికి బిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్ హాజరై నూతన గృహప్రవేశ దంపతులు సుదర్శన్ రెడ్డిస్వప్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాధవత్ బాలకిషన్, కూస లింగమూర్తి, లకావత్ ప్రవీణ్, బానోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం



**వుదయం సిద్దిపేట ప్రతినిధి (మార్చి 6)**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామంలో ఇటీవల ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఇరువురి కుటుంబాలను కలిసి పరామర్శించారు.అనంతరం కమ్మరి నర్సయ్య (70), వైనాల భూమవ్వ (82) కుటుంబాలకు తలా రూ.5,000 చొప్పున గ్రామ సర్పంచ్ కుంబాల మణెమ్మ లాలయ్య, వార్డ్ సభ్యులు శానగొండ రాజు, దార శోభ, బోయిని శిల్పా సునీల్, కప్పెర రోజా, కొత్తకొండ మూర్తి, అక్కి తిరుపతితో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలకు తమ వంతుగా సహకారం అందిస్తున్నటుల్ తెలిపారు. పేదకుటుంబాలను ాదుకునేందుకే నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఆర్ సైన్యం అధ్యక్షులు కుంబాల చంద్రశేఖర్, కవ్వం విజేందర్ రెడ్డి, నిమ్మకాయల రాజు, ధార రాజు, ఎగుర్ల అజయ్, చెలిమేల రుచిత్ రెడ్డి, సంగెం శివశంకర్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**చెన్నారావుపేట. మార్చి. 6 (వుదయం న్యూస్ ప్రతినిధి)**

చెన్నరావుపేట మండలం ఉమ్మడి ఎల్లయగూడెం పరిధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా ఈ రోజుఎస్సీ కాలనీ నుండి పోచమ్మ గుడి వరకు అంగడి బక్కయ్య ఇంటి నుండి పెద్దమ్మ గుడి వరకు నెంబర్ 2 మాధవ నగర్ కాలనీలో మగ్గిడి సాంబయ్య ఇంటి వద్ద నుండి పోచమ్మ తల్లి గుడి వరకు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినుకల కనకమల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసబోయిన రమేష్ ఉప సర్పంచ్ పానుగంటి కొమురయ్య మంద జనార్ధన్ వార్డు సభ్యులు ఎదురుబోయిన వీరభద్రయ్య పానుగంటి స్వరూప ప్రభాకర్ అల్వాల స్వరూప లక్ష్మి నర్సు మల్టీ పర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**వుదయం, కరీంనగర్:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంట ఎక్స్ రోడ్డులో బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులను లారీ వెనుక నుంచి వచ్చి వేగంగా ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ కు చెందిన తాటికొండ సాయికిరణ్(23), చిలుక ప్రదీప్(23) ఇద్దరు చాకుంటలో జరుగుతున్న వివాహానికి వారు రుక్మాపూర్ గ్రామం నుంచి బైక్ పై వెళ్లుతున్నారు.అతివేగంగా వచ్చిన లారీ వీరి బైక్ ను వెనకాల నుంచి ఢీకొట్టి ఇద్దరి తలల నుంచి టైర్లు ఎక్కడంతో మెదడు బయటకు చిట్లి స్పాట్ లోనే మృతిచెందారు.యాక్సిడెంట్ సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్ కు చేరుకొని వివరాలు సేకరించారు.వివాహానికి బయలు దేరిన 5నిమిషాలలోపే ఇద్దరు ఫ్రెండ్స్ లారీ యాక్సిడెంట్లో చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి..



# ఆరోగ్య సంరక్షణలో దంత వైద్యుల పాత్ర కీలకం

## ప్రముఖ దంత వైద్యులు ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్

**జగిత్యాల, మార్చి 06 (వుదయం ప్రతినిధి)**



నోటి లోపల వివిధ రకాల వ్యాధులను నివారించడంలో చికిత్స చేయడంలో దంత వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ప్రముఖ దంత వైద్య నిపుణులు ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ (అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల బ్రాహ్మణ వాడ జగిత్యాల) అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్య దినోత్సవం ను నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ హరి విక్రమ్ కు పుష్పగుచ్ఛములు అందించి శాలువాలతో సన్మానించారు అనంతరం డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దంత పరిశుభ్రత లేకపోతే చిగుళ్ల వ్యాధులు గుండె జబ్బులు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు ఈ సందర్భంగా రిటైర్డ్ తహసీల్దార్ పి హన్మంత్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం లు మాట్లాడుతూ దంత సమస్యలు నివారించడానికి అత్యుత్తమ చికిత్స చేయడంలో డాక్టర్ హరి విక్రమ్ జిల్లాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు నాయిని సంజీవ రావు కొయ్యడ సత్యనారాయణ ఎండి యాకూబ్ టీబీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ కరుణ విజయలక్ష్మి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



## అయిజలో ప్రజా పాలన - పట్టణ ప్రణాళికకు శ్రీకారం

**అలంపూర్ మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పాలన -- పట్టణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ కార్యక్రమం నేడు ఐజ పట్టణంలో ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఐజ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ నరసింహులు, మిగతా కౌన్సెలర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది చీపుర్లు పట్టుకొని స్వయంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పారిశుద్ధతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఐజ పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ మేనేజర్, ఏఈ, టౌన్ ప్లానర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.



## 16న పొనకల్ దిన,వారసంత ల వేలం పాట

**జన్నారం, మార్చ్ 6(వుదయం విలేకరి)**

జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీలో నిర్వహించే వార,దిన సంతల వేలంపాట నిర్వహించనున్నామని ఈవో రాహుల్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే దిన, వారసంతల వేలంపాటను మార్చి 16న పోన్కల్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తామన్నారు. వారసంతకు ఇరవై వేలు దిన సంతకు రూ.పదివేలు డిపాజిట్ గా చెల్లించాల్సి ఉందన్నారు. తగిన ఆసక్తి, అర్హత కలిగిన వారు ఆయా వేలం పాటలో పాల్గొనాలని ఈవో రాహుల్ కోరారు.


# ఉపాధిలో దొంగ మాస్టర్ల దందా

- పనిచేయని కూలీలకు నకిలీ హాజరు
- జిల్లాలో పలు ప్రాంతాల్లో అవకతవకలపై అధికారుల మౌనం చర్యలు శూన్యం

**నెల్లికుదురు, మార్చ్ 06(వుదయం ప్రతినిధి) :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలు వరంగా భావిస్తారు వారి జీవనోపాధికి సంవత్సరంలో కనీసం వందరోజుల ఉపాధిని కల్పిస్తూ వలసలను తగ్గిస్తూ ప్రజలు నివసిస్తున్న చోటే ఉపాధిని కల్పిస్తూ ప్రజలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ప్రభుత్వా లక్ష్యాన్ని బూడిదలో పోసిన పన్నీరుల వృధా చేస్తూ ప్రభుత్వ నిబంధనలను సైతం తుంగలో తొక్కుతూ ఉపాధి నిధులను పక్కదారి పట్టిస్తూ కొందరు అక్రమార్కులు కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఉపాధిలో ఎన్ని అవకాతవకలు జరిగిన సంబంధిత అధికారుల దృష్టికి ఆధారాలతో చేరవేసినప్పటికీ నామమాత్రపు విచారణలతో సంబంధితలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు మౌనం పాటిస్తూ ఉపాధి నిధులు పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులకి ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధిలో ఏవైనా అవినీతి జరిగిందని అధికారుల దృష్టికి తీసుకుపోయిన "అందుడికి అద్దం చూపించినట్లుగా" ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే నెల్లికుదురు మండలం , రవిరాల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకాతవకలు జరిగిన సంబంధిత పర్యవేక్షణ అధికారులు నోరు మెదపని వైనం. కూలీల హాజరు నమోదు చేసే ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో పనిచేసిన కూలీల ఫోటోలే అప్లోడ్ చేయాలన్న ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిలో హాజరుకాని కూలీల పేర్లకు బదులుగా పనిలో ఉన్న వారిని మరల మరల తీస్తూ, అలాగే ఎప్పుడో గతంలో తీసిన ఓకే ప్రింటెడ్ ఫోటో కాపీని పనిలో హాజరుకాని కూలీలకు బదులుగా నకిలీ హాజరు అప్లోడ్ చేస్తూ కూలీల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చేస్తున్నారు. ఉపాధిలో అవకాతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడే స్పందిస్తే ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదు. స్పందించకుండా వదిలేస్తే తర్వాత ఆడిట్ చేసి రికవరీ రాసిన పెద్దగా రికవరీ చేసిన దాఖలాలు కనబడవు అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులు ప్రతి సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై మండల అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్ లకి, ఫీల్డ్ అసిస్టెంట్లకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికారుల ఆదేశాలు ప్రభుత్వ నిబంధనలతో మాకు పనేంటి అన్న రీతిలో వారి ఇష్టానుసారంగా కూలీలతో కుమ్మక్కై పనికిరాని కూలీల ఖాతాలో డబ్బు జమ అయ్యాక కూలీలకు ఎంతోకొంత చేతిలో పెట్టి మొత్తాన్ని మాయం చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. జరిగిన అవకాతవకల పై ఫీల్డ్ అసిస్టెంట్ లని మందలించిన ఏదో ఒక సాకులు చెబుతూ తప్పును కప్పి పంచుకోవడం విస్మయం. ఇదంతా ఇలా ఉంటే మరి పనికి రానివారు పనిచేసే కొలతలను ఎలా చూపెడుతున్నారు టెక్నికల్ అసిస్టెంట్ చూసి చూడనట్లు వ్యవహరించడమే ఇందుకు కారణమా. ఉపాధి పని అయిపోయాక బిల్లులు పెట్టాలంటే పంచాయతీ సెక్రెటరీ అవకాతవకలు చూడకుండానే సంతకాలు పెడుతున్నారా లేదా తెలిసే పెడుతున్నారా అనేది తెలియాల్సి ఉంది. ఉపాధిలో జరుగుతున్న అవకతవకలు అధికారుల కను సైగల్లోనే నడుస్తుంది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆధారాలతో అధికారులకు సమాచారాన్ని అందించిన ఏదో ఒక నామమాత్రపు విచారణలతో రిపోర్టులు రాసుకుంటూ సంబంధితులపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు ఉండవని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇలా కూలికి రాని వారి ఖాతాల్లో జమ అయినా డబ్బులు రికవరీ చేసి ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడాలని ఖాతాలో డబ్బు జమ కాకుండా బిల్లులు పెండింగ్లో ఉంటే వాటిని నిలిపేయాలని పలువురు కోరుకుంటున్నా. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధితులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





State: TELANGANA District: Mahabubabad Block: NELLIKUDUR Panchayat: RAVIRALA

Work Code : 3632003013/RC/7231171219 Msr No. : 11008
Work Name : Construction of Mitti murram Roads for Community Ups school to Yasam ravi land at Ravirala

Group Photo 1

Uploaded Group Photo-1

Click here for large image

Timestamp for Photo-1

Taken : 20 Feb 2026 08:12:06:000
Uploaded : 20 Feb 2026 10:27:46:000
Geo Co-ordinates: 17.5942558,79.8023836
Taken by: GORENTLA BHADRAIAH
Designation: Mate

Second Photo is not uploaded!

| S.No | Job Card No | Worker Name(Gender) | Attendance Date | Present/Absent |
|---|---|---|---|---|
| 1 | TS-32-003-013-012/010002 | Srikanth (M) | 20 February 2026 | Present |
| 2 | TS-32-003-013-012/010027 | Sammakka (F) | 20 February 2026 | Present |
| 3 | TS-32-003-013-012/010058 | Anjayya (M) | 20 February 2026 | Absent |
| 4 | TS-32-003-013-012/010058 | Lacchamma (F) | 20 February 2026 | Absent |
| 5 | TS-32-003-013-012/010109 | Komuramma (F) | 20 February 2026 | Present |
| 6 | TS-32-003-013-012/010109 | Sammayya (M) | 20 February 2026 | Present |
| 7 | TS-32-003-013-012/010112 | Ramachandru (M) | 20 February 2026 | Present |
| 8 | TS-32-003-013-012/010112 | Uppamma (F) | 20 February 2026 | Present |

**రవిరాల గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ చరవాణిలో కోరగా..**

ఉపాధి లో జరిగిన అవకాతవకలపై రవిరాల గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ చరవాణిలో కోరగా వారు మాట్లాడుతూ రవిరాల గ్రామపంచాయతీ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకాతవకలు జరగట్లేదు జరిగినట్టు మా దృష్టికి రాలేదు అని వారు తెలుపగా వుదయం ప్రతినిధి మాట్లాడుతూ జరిగిన అవకాతవకల కు సంబంధించిన నకిలీ హాజరు ఫోటోలు పంపిస్తాను చూడండి అని వారికి తెలుపగా రవిరాల గ్రామపంచాయతీ సెక్రెటరీ ఫోటోలు చూసిన తర్వాత ఎన్నిసార్లు చరవాణిలో వివరాల కోసం ప్రయత్నించిన స్పందించకపోవడం గమనార్హం.

**నెల్లికుదురు మండల ఉపాధి పర్యవేక్షణ అధికారి వివరణ చరవాణిలో కోరగా...**

రవిరాల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవగాహనపై నెల్లికుదురు మండల ఉపాధి పర్యవేక్షణ అధికారి వివరణ చరవాణిలో కోరగా వారు మాట్లాడుతూ. ఉపాధిలో పనిచేసే కూలీలకు మాత్రమే హాజరు వేయాలి అలా పెట్టిన వారి ఫోటోలే మళ్లీ పెడుతూ నకిలీ ఫోటోలు, జిరాక్స్ ప్రింటెడ్ ఫోటోలు అప్లోడ్ చేయడం నిబంధనలకు విరుద్ధం అలా చేయడానికి లేదని తెలుపుతూ అలా రవిరాల గ్రామపంచాయతీ ఉపాధి పనిలో జరిగినట్లు మా దృష్టికి ఏమీ రాలేదు అలా నకిలీ హాజరు నమోదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జల్లాపురంలో 'సతి' పతి పెత్తనం

*మహిళా ప్రజాప్రతినిధుల హక్కులకు పాతర!*



**గద్వాల మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది వారు స్వయంగా పాలన సాగించడానికని రాజ్యాంగం చెబుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో మహిళా వార్డు మెంబర్ల స్థానంలో వారి భర్తలు రాజ్యమేలుతున్నారు. అధికారం మహిళలదైతే.. ఆ కుర్చీల్లో కూర్చుని పెత్తనం చలామణి చేసేది మాత్రం వారి భర్తలే కావడం గమనార్హం. అధికారిక సమావేశంలో శుక్రవారం గ్రామంలో జరిగిన '99 రోజుల యాక్షన్ ప్లాన్' మీటింగ్‌లో ఈ బాగోతం బట్టబయలైంది. వార్డు మెంబర్లుగా ఎన్నికైన మహిళలు హాజరుకావాల్సిన చోట, వారి భర్తలు యధేచ్ఛగా వచ్చి అధికారుల ముందే కుర్చీల్లో కూర్చున్నారు. మహిళా సాధికారతను అగౌరవపరుస్తూ, వారిని గృహాలకే పరిమితం చేస్తున్న ఈ చర్యపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?పంచాయతీ కార్యదర్శి మౌనం.. విస్మయానికి గురి చేస్తోంది!?అన్ని నిబంధనలు తెలిసిన పంచాయతీ కార్యదర్శి కళ్లముందే ఈ తతంగం జరుగుతున్నా, ఆయన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "సామాన్యులకు ఒక రూల్.. వీరికి ఒక రూలా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల సమక్షంలోనే ప్రజాస్వామ్య విలువలు గాలికి వదులుతుంటే, ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్?మహిళా ప్రతినిధుల పేరుతో పెత్తనం చలామణి చేస్తున్న వ్యక్తులపైన,

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన 99 రోజుల ప్రగతి ప్రణాళిక

- ముఖ్య అతిథులుగా వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,
- మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లంనవీన్.



**నర్సంపేట,మార్చ్ 06(వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినహో'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికహో99 రోజుల ప్రత్యేక కార్యాచరణనుహో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గంధం నరేందర్ గుప్తా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగే ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా కళాశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజువారి ప్రణాళికలను రూపొందించి విభాగాల వారిగా వర్గీకరించి క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను విధులను కూలంకుశంగా వారికి విశ్లేషణ చేసి అవగాహన కల్పించారు. అందులో భాగంగా మొదటి రోజున కళాశాల ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి తదుపరి కార్యాచరణను ఉన్నత విద్యా కమిషనర్ యొక్క ఆదేశానుసారం రోజువారి ప్రణాళికలను రూపొందించి వివరించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ మాట్లాడుతూ విశాల ప్రాంగణంలో కళాశాల భవనం విశాల తరగతి గదులతో నిర్మితమై ఉందని దీనిని సుందరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత మనందరిపై ఉందని దానికి కావలసిన సహకారం మున్సిపాలిటీ తరపున అందిస్తామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంధం నరేందర్ గుప్తా తెలుపుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజా పాలన ప్రణాళికను తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు అవ్వాలని విద్యార్థులు యువత ముందుండి నడిపించాలని కోరుకున్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ కళాశాల స్థాయి కార్యాచరణ 99 రోజుల ప్రణాళికను (మార్చి 6 - జూన్ 12) సమర్థవంతంగా అమలు చేయడానికి రూపొందించిన దశల వారి కార్యాచరణను తెలుపుతూ

మొదటి దశ (ప్రారంభం, స్వచ్ఛత)హోకళాశాల గదులు, ప్రయోగశాలలు, ఆవరణలో పూర్తిస్థాయి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం, ఈ గవర్నెన్స్, ఆన్‌లైన్ సేవల వినియోగాన్ని ఇంటర్నెట్ సేవలను విద్యార్థులందరికీ అందుబాటులో తెచ్చే విధంగా కృషి, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి, కళాశాల నిర్వహించే ప్రతి అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమంలో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవడంరెండవ దశ (పాలనా సంస్కరణలు) కార్యాలయంలో ఉన్న ఫైళ్లను క్రమ పద్ధతిలో అమర్చడం, ఏదైనా పరిష్కారం కాని సమస్యలు వాటిని పరిష్కార మార్గాలను వెతకడం డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం ప్రతి విభాగం అధిపతి తమ పరిధిలోని పనుల పురోగతిని వారం వారం ప్రిన్సిపాల్‌కు నివేదించేలా ప్రణాళిక, మూడవ దశ (విద్యా ఒ నైపుణ్య అభివృద్ధి) విద్యార్థులకు ప్రత్యేక సెమినార్లు, క్విజ్ పోటీలు జిజ్ఞాస వంటి స్టడీ ప్రాజెక్టులపై అవగాహన కల్పించడం, లైబ్రరీల వినియోగం సెమినార్లలో చురుకుగా పాల్గొని తమ విద్యా సామర్థ్యాన్ని పెంచుకునే విధంగా శిక్షణ కార్యక్రమాలు, నాల్గవ దశ (సంక్షేమ అవగాహన)హోవిద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న స్కాలర్‌షిప్‌లు ఇతర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో ఈ 99 రోజుల ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేయడం సిబ్బంది విద్యార్థులకు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాంబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక డ్రైవ్

**కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో మార్చి 6 నుండి మార్చి 15 వరకు 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ తెలిపారు ఈ సందర్భంగా పరిశుభ్రత పారిశుధ్యం సంస్థాగత నిర్వహణ రికార్డుల నిర్వహణ పరిపాలనా సామర్థ్యంపై దృష్టి సారించనుందని కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధ్యాపకులు విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాలలో వివిధ విభాగాల సమన్వయంతో శుభ్రత కార్యక్రమాలు రికార్డుల సక్రమ నిర్వహణ పరిపాలనా విధానాల మెరుగుదల విద్యార్థులలో అవగాహన పెంపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది అందరూ కలసి పని చేస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆశా బావం వ్యక్తం చేశారు

## ఉత్సాహంగా జనసేన సభ్యత్వ కార్యక్రమం

**నల్లగొండ, మార్చి 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కాలేజీలో శుక్రవారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని జనసేన పార్టీకి సభ్యత్వం తీసుకున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నల్లగొండలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడం, పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జీుఖు నావఖ్ఖుూఖతీఎ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు. బత్తుల మల్లేష్ కాంపల్లి వెంకట్, రాంబాబు, కుమారస్వామి, జి.సురేష్ కుమార్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు పదవ తరగతి

- ఇష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ లేదు...
- మొబైల్ ఫోన్లు టీవీలకు పిల్లలు దూరంగా ఉండాలి...
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం...
- బోర్డు పరీక్షల పై విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన ఉపాధ్యాయులు...
- పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నుల పంపిణీ...

**కోరుట్ల ,మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు పదవ తరగతి అని ఇష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని కోరుట్ల మున్సిపాలిటీలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆరవ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు అని ఇక్కడ వేసుకునే పునాది ఉన్నత చదువులకు బాటలు వేస్తుందని విద్యార్థులు చదివిన భయంతో కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యంగా విద్యార్థులను టీవీలు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరారు తరగతి గదిలో రోజువారి బోధించిన సబ్జెక్టులను ప్రస్తుత పత్రాలను ప్రతిరోజు ఇంట్లో ఒకటికి రెండుసార్లు చదివేల చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందన్నారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బోర్డు పబ్లిక్ పరీక్షల పట్ల విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రణాళికాబద్ధంగా టైం టేబుల్ ప్రకారం చదివితే మంచి మార్కులతో గ్రేడ్లు సాధించవచ్చునని తెలిపారు పరీక్షల సరళి సమయపాలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు చదువులో ఎలాంటి సందేహాలు ఉన్నారు వెంటనే తమను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నిమిత్తం ఎగ్జామ్స్ కార్డులు, పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస స్వామి రాజిరెడ్డి సంజీవరాణి చైత్ర లతా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రాయితీపై జిప్సం సరఫరా

### అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్

**అలంపూర్ మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

90 శాతం రాయితీపై జిప్సం సరఫరా కారు చూడు నేల కలిగిన పొలాల పునర్వ్యవస్థీకరణ కొరకు రైతులకు సరఫరా చేస్తున్నట్లు అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్ తెలిపారు. అలాగే వేరుశనగ, మొక్కజొన్న వేసే రైతులకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. 50 కేజీల జిప్సం బ్యాగ్ పూర్తి ధర =ం.283. 00 రైతు చెల్లించాల్సిన ధర 50 కేజీల బ్యాగుకు =ం.28.30 పైసలు మాత్రమేనని తెలిపారు. ఒక రైతుకి గరిష్టంగా 10 జిప్సం బ్యాగులు మాత్రమే అందించబడతాయి. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తో పాటుగా పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి మార్చి 10వ తేదీ లోగా ఇవ్వాలని తెలిపారు. ఐజ మండలానికి 200 టన్నుల ( 4000 బస్తాలు ఒక్కొక్కటి 50 కేజీల చొప్పున ) జిప్సం కేటాయింపు జరిగింది. మొత్తం రైతుల సంఖ్య 400 మంది రైతులు. ఇందులో జనరల్ కేటగిరీ కింద 300 మంది రైతులు, ఎస్సీ కేటగిరీ కింద 64 మంది రైతులు, ఎస్టీ కేటగిరీ కింద 36 మంది రైతులకు సబ్సిడీ కింద జిప్సం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఐఏఎస్ లాంగ్ టర్మ్ కోచింగ్...




**కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల మెట్పల్లి కోరుట్ల పరిసర ప్రాంతాల్లో మొట్టమొదటిసారి ఐఏఎస్ అకాడమీ లాంగ్ టర్మ్ కోచింగ్ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల వేదిక్ ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ తెలిపారు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కొరకు హైదరాబాద్ ఢిల్లీ ప్రాంతాలకు వెళ్లకుండా మన కోరుట్ల పట్టణంలో లాంగ్ టర్మ్ కోచింగ్ డిగ్రీ మొదటి సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ పోతాని నవీన్ కుమార్ తెలిపారు డిగ్రీ చదువుతున్న మొదటి రెండవ మూడవ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ ఎగ్జామినేషన్ తేదీ 7 3 2026 న శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడునని వేదిక్ ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఫౌండర్ సాధన తెలియజేశారు దీనికి పరీక్షలో పాల్గొనబోయే విద్యార్థులు అందరూ 11 రూపాయల క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించి మీ యొక్క రిజిస్ట్రేషన్ చేసుకోగలరు రిజిస్ట్రేషన్ అయిన వారు మాత్రమే ఎగ్జామినేషన్ రాయడానికి అర్హులు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్

**కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామం భారతీయ జనతా పార్టీ కార్యకర్త చెలివేరి నవీన్ శ్రీజ ల వివాహం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...

### 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక...
### కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




జగిత్యాల మార్చి 06 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాలలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ముఖ్యంగా పట్టణ పరిశుభ్రత (సానిటేషన్) అంశంపై చర్చించారు పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు అనంతరం అధికారులు వార్డుల్లో తిరిగి డ్రైనేజీ వ్యవస్థ నల్లా నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు అలాగే వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు

ఈ కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుధ్యం తాగునీరు డ్రైనేజీ గృహ నిర్మాణం వంటి ముఖ్యమైన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు తెలిపారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ ప్రజలు కూడా అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో అమలు చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు ప్రత్యేకంగా పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం కార్యాలయాల పరిశుభ్రత పన్నుల వసూళ్లు ఫైళ్ల క్లియరెన్స్ తాగునీటి సరఫరాను నిరంతరం అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు వార్డుల్లో నెలకొన్న సమస్యలను వార్డుల సందర్శన ద్వారా గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు

అలాగే నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి శాఖ సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ స్పందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు

### -రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల /మార్చి 6, (వుదయం ప్రతినిధి):**

ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజులహౌకార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల




అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిహౌచేయడం జరుగుతుందని, వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు, మరుగు కాలువలు, త్రాగునీటి కొరకు బోర్ వెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 15 లక్షల రూపాయల చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన కార్యక్రమాల పనులను ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధ దిశగా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి, డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. సి సి రోడ్లు, మురుగు కాలువల పనులను వేగవంతం చేస్తామని, చెన్నూర్ లో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరిచే ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల రూపాయల నిధులతో ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్

**మెట్ పల్లి మార్చి 06 (వుదయం విలేఖరి)**



కేశపూర్ గ్రామానికి చెందిన బోనగిరి భూమేష్ స్వాతి (సర్పంచ్) సోదరి వివాహం మెట్పల్లి పట్టణ విఆర్ఎమ్ గార్డెన్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన లింగన్న గౌడ్



నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గాజుల లింగన్న గౌడ్



**జన్నారం, మార్చ్ 6(వుదయం విలేఖరి)**

జన్నారం మండల ప్రెస్ క్లబ్ నూతన పిఎస్టీలు బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షుడిగా గాజుల లింగన్న గౌడ్, మాజీ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య మరియు సభ్యుల సమక్షంలో శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుంటానని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రహరీ గోడ, మరికొన్ని పనులు ఉన్నాయని, వాటిని మీ అందరి సహకారం తో పూర్తి చేస్తానని అన్నారు. అనంతరం మాజీ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాజీ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం తన చిరకాల వాంఛ అని, అది మీ అందరి సహకారంతో నెరవేరిందని ఇంకా కొన్ని పనులు ఉన్నాయని, అవి కూడ నూతన కార్యవర్గం పూర్తి చేయాలని, దానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా జాడి వెంకటయ్య, కోశాధికారి శీల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు మేడ మురళి, కొండపల్లి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి గోనే సత్యం, సంయుక్త కార్యదర్శి రాజేందర్, ఐలవేణి నర్సయ్య ,మదిరే సతీష్, నందనకారి మహేష్, ముఖ్య సలహాదారులు పూదరి సత్యనారాయణ, కందుల రమేష్, తాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### జిల్లా పరిషత్ సీఈవో బి గౌతమ్ రెడ్డి...



**జగిత్యాల, మార్చి 06 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో బి గౌతంరెడ్డి ప్రారంభించారు ఈసందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం లోపల ఉన్న ఉపయోగపడని వస్తువులను కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశుభ్రతను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు అలాగే కార్యాలయం బయట చుట్టుపక్కల ప్రదేశాల్లో పిచ్చి మొక్కల తొలగింపు ఉపయోగపడని వస్తువుల తరలించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో బి గౌతం రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అందరూ ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైన మార్పు కనబడే విధంగా ఉద్యోగులందరూ కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి గౌతంరెడ్డి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ఈఈ పిఆర్ లక్ష్మణ్ రావు సుపరెండెంట్ లు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



**లక్షెట్టిపేట్, మార్చి 6 (వుదయం ప్రతినిధి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కానమల్ల అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ సెకండరీ బాలికల పాఠశాలలో యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కానమల్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి పరీక్షల్లో పాల్గొనడం ద్వారా వారి జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో లక్షెట్టిపేట మండలంలోని మొత్తం 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీ ఫలితాల్లోమండల స్థాయి మొదటి బహుమతి -- ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని రిషిక,రెండవ బహుమతి -- ట్రినిటీ హైస్కూల్ లక్ష్మీ ప్రసన్న మూడవ బహుమతి -- ఆర్కే హై స్కూల్ విద్యార్థిని దీరతీరి విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శైలజ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాండ్ల సత్యనారాయణ,యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, కారుకురి సురేందర్, చెల్లా గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రతపై అవగాహన: రాజకుమారి



**చండూరు, మార్చి 06 (వుదయం విలేఖరి)** చండూరు పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా తమ ఇళ్ల చుట్టూ మరియు వీధుల్లో పరిశుభ్రత పాటించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లలో వేయాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి , అధికారులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి కానిస్టేబుల్ కు గాయాలు



జన్నారం, మార్చ్ 6(వుదయం విలేఖరి) బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. జన్నారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం ద్విచక్ర వాహనంపై పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని బొమ్మెన రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు.దీంతో గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వారు కానిస్టేబుల్ కు ప్రథమ చికిత్స చేసి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి జే.రమేష్ పైలట్ ఎం.గంగాధర్ ఉన్నారు.

# రొటీగూడ లో ఉచిత పశు వైద్య శిబిరం



**జన్నారం, మార్చ్ 6(వుదయం విలేఖరి)** జన్నారం, మార్చ్ 6(వుదయం విలేఖరి) బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. జన్నారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం ద్విచక్ర వాహనంపై పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని బొమ్మెన రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు.దీంతో గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వారు కానిస్టేబుల్ కు ప్రథమ చికిత్స చేసి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి జే.రమేష్ పైలట్ ఎం.గంగాధర్ ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

*.... ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన*

*ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథమెటిక్స్ / జంతు శాస్త్రం/ చరిత్ర పరీక్షకు (98%) మంది విద్యార్థులు హాజరు*

**పెద్దపల్లి, మార్చి-06 (వుదయం ప్రతినిధి)**

నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథమెటిక్స్ /జంతు శాస్త్రం/ చరిత్ర భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (3885) మంది హాజరు కావాల్సి ఉండగా, (3828)మంది హాజరు కాగా,(57) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, నేడు 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్యడ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమన్వయంతో చేపట్టాలి

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

*99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి*

*రఘునాథపాలెం రైతువేదిక నందు మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు 99 రోజుల కార్యక్రమం పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్*



ఖమ్మం,**మార్చి 6 (వుదయం ప్రతినిధి):** గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు మార్చి 6 నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం రఘునాథపాలెం రైతువేదిక నందు మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు. అంతకుముందు రఘునాథపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, పరిసరాలలో చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్ లైన్ దరఖాస్తులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి ఓపీ, మందుల నిల్వలు, గర్భిణి మహిళలకు అందించే సేవల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లు, వార్డుమెంబర్ లు ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలని అన్నారు. గ్రామపరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం



**నకిరేకల్ మార్చి 06(వుదయం ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల సన్నాహక సమవేశం కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమి అవసరం ఉందో తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..

ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాన్, మున్సిపాలిటీ కమిషనర్, పట్టణ సి ఐ, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమం పై పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి 06 (వుదయం ప్రతినిధి)**



99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నూతనంగా గెలిచిన స్థానిక నాయకులకు ప్రజలలో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కౌన్సిలర్ లకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వస్తె వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తామని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గోన్నాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కల్ల మద్దికుంటలో కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి ఫిబ్రవరి 06 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మండలంలోని తుర్కల్ల మద్దికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు .అనంతరం దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, నియోజకవర్గ ప్రజలు, రైతులు అందరూ సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని శ్రీ కోదండ రాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో నూతనంగా ఆలయం నిర్మించడం ఆనందదాయకమని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, ముత్యాల రాము,రాజి రెడ్డి,సంపత్ రెడ్డి,మల్లేశం, డాడీ ఐలయ్య, లక్ష్మీ నరసయ్య, దీ=ా నాయకులు ఉన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరం



**అలంపూర్ మార్చి 06 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం డాక్టర్ల చేత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల, కంటి, పంటి, ఆర్థోపెడిక్ డాక్టర్లు మొదలైన ఐదు రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల చేత ఈ వైద్య శిబిరం నిర్వహించబడింది. దాదాపు 350పైగా పేషెంట్లు చికిత్స తీసుకోవడం జరిగిందని, వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. వచ్చిన పేషంట్లలో కొంతమందిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని, ఈ వైద్య శిబిరం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సూపర్వైజర్స్, ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణాన్ని తాకి మృత్యుంజయురాలైన కొండెంగ

## సీపీఆర్‌తో ప్రాణం పోసిన కోదాడ పశువైద్యులు



**కోదాడ మార్చి 6(వుదయం)** కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో వైద్యులు సీపీఆర్ చేసి మరణం అంచుల వరకూ వెళ్లిన ఒక కొండెంగకు ప్రాణం పోసిన ఘటన ఆసక్తికరంగా మారింది. భరాఖత్ గూడెం ప్రాంతానికి చెందిన ఓ రైస్ మిల్లు యజమాని కోతుల బెడద నుంచి రక్షణ కోసం నూజివీడు నుంచి కొండెంగను కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. నాలుగు రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో అది అకస్మాత్తుగా కిందపడిపోయింది. వెంటనే యజమాని కోదాడ పశువైద్యశాలకు తరలించారు. పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య అత్యవసర చికిత్స అందించి సీపీఆర్ నిర్వహించడంతో కొండెంగకు మళ్లీ గుండె స్పందన, శ్వాస వచ్చాయి. కొంతసేపటి చికిత్స అనంతరం కొండెంగ లేచి కూర్చోవడంతో అక్కడున్నవారందరూ ఆశ్చర్యపోయారు. పూర్తిగా కోలుకున్న అనంతరం కొండెంగను యజమానికి అప్పగించారు.

# ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ





**మధిర ,మార్చి 6, వుదయం ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికలో భాగముగా శుక్రవారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,వైస్ చైర్మన్ కోన ధని కుమార్,వార్డు కౌన్సిలర్లు 99 రోజుల ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగినది. ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులు,ఎస్ హెచ్ జి మహిళల తో ప్రారంభ సభ నిర్వహించుకోని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ ప్రణాళిక లో 10 థీమ్ లలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్,డిఈఈ నరేష్ రెడ్డి,టిపిఎస్ శ్రీనివాస రావు,మేనేజర్ ఉదయ్ కుమార్,శానిటేషన్ సిబ్బంది,మెప్మా ఆర్పీలు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దపల్లి ఫిబ్రవరి 06 (వుదయం ప్రతినిధి) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఇంచార్జీ గౌ.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారి సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి






**గద్వాల, వుదయం**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. 99 రోజులపాటు షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన 10 ముఖ్య అంశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు కూడా ఉండడంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంను సంబంధిత అధికారులు శుభ్రం చేశారు. ఈ నెల 15 వరకు పరిశుభ్రత కార్యక్రమాలతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ చేయనున్నట్లుఅధికారులు తెలిపారు. మార్చి నెల ముగిసేలోగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల వసూలు పై కూడా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో, మునిసిపాలిటీలలో మొదటి రోజు నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, ఆయా మండలాల అధికారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**చేవెళ్ల, వుదయం:**

చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఘనంగా సన్మానిస్తూ మహిళల పాత్రను కొనియాడారు.ఈ సందర్భంగా చేవెళ్ల అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బృంగి శ్రీనివాసులు మహిళా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ..మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగాలు, న్యాయ రంగం సహా అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. కోర్టు సూపరింటెండెంట్ ఇందిరా మాట్లాడుతూ... మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు వంటి అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలకు విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ముకురం నర్సిములు, జనరల్ సెక్రటరీ మహేష్గౌడ్, మహిళా న్యాయవాదులు మాధురి రోజా రెడ్డి, ప్రవీణ పూజ లోకేశ్వరి మీనా కోర్టు సిబ్బంది మాధురి కవిత భావన జ్యోతి హరిత ప్రశాంతి అనసూయ సరస్వతి తదితరులు మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



**నారాయణపేట, వుదయం**

నారాయణపేట పట్టణంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెంది న చంద్రకళ మరణించడంతో శుక్రవారం వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య అంత్యక్రియల కోసం తనవంతు ఆర్థిక స హాయ ంఅ ంద జేశారు. చ ంద్రక ళ మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్యయాదవ్



**నారాయణపేట, వుదయం**

పారిశుధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు.శుక్రవారం 1వవార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ సత్య రఘు పాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బంది,ప్రజలు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్డుపై వేయకుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది పారిశుధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల జిఆర్రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ సౌజన్య, మేనేజర్ అజీమ్, సూపర్వైజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



**రామచంద్రాపురం, వుదయం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై మహిళలకు మహి ళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని, విద్య, ఉపాధి మరియు సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాణి యాదవ్, విజయ, స్వర్ణ జ్యోతి, లత, విజయలక్ష్మి, అరుణ జ్యోతి, సునీత, రాధ, గాయత్రి, తార, చైతన్య తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం

## పారిశుధ్యం, అభివృద్ధి పనులకు వేగం

## ప్రజల్లో అవగాహనకు 2K/5K రన్ నిర్వహణ

**చేవెళ్ల, వుదయం**



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేవెళ్ల పురపాలక సంఘంలో "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" ప్రారంభ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్పర్సన్ రాములు, వార్డుల కౌన్సిలర్లు, మెప్మా మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశం మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు పౌర సేవలను మెరుగుపరచడమే ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు.పట్టణంలోని రోడ్ల వెంట, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం వంటి చర్యలు అమలు చేయనున్నట్లు చెప్పారు. అదే విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు 2K, 5K రన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్లు మరియు చైర్పర్సన్లకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సమావేశంలో పాల్గొన్న వారందరితో "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.తదుపరి చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఈనెల 8న అంబేద్కర్ జాతర పేట జిల్లా కమిటీ ఎన్నిక



**నారాయణపేట, వుదయం**

నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ కళాభవనంలో 4 వ అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ ఎన్నిక ఈనెల 8 ఆదివారం మధ్యాహ్నము 1 గంటకు నిర్వహిస్తున్నట్లు జిల్లా అంబేడ్కర్ జాతర కమిటీ అద్యక్షుడు మహేష్ తెలిపారు.ఈ సమావేశానికి ప్రతి మండలం నుండి దళిత ప్రజా సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ మాధవ్ రమేష్ చంటి చిన్నికృష్ణ వడెప్ప రవి దుబాయ్ కృష్ణ పాండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి

**వెల్దండ, వుదయం**



మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అంతా చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులసోదరులు ఏనుముల తిరుపతి రెడ్డి గారిని వారి నివాసంలో శుక్రవారం లింగారెడ్డి పల్లి సర్పంచ్ అన్వర్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు . దీంతో ఆయన వెంటనే స్పందించి లింగారెడ్డి అభివృద్ధికి తప్పకుండ సహారిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# పరీక్షలంటే భయం వీడాలి..



**లక్షెట్టిపేట్, వుదయం:**

విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దని,మార్కులు సాధించడమే లక్ష్యం కాదని, జీవితంలో విజయం సాధించాలని మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో శుక్రవారం పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస, లక్ష్య సాధన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల పట్ల భయం విడిచిపెట్టి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలన్నారు.వివిధ సబ్జెక్టులపై పట్టు సాధించడం, పరీక్షలకు సిద్ధం కావడం పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా కల్యాణి, మహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ గీతాంజలి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, శ్రీలత పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకుల వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




**కల్వకుర్తి, వుదయం**

విద్యార్థుల పట్ల వహించరాదని ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం అందజేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కమిషన్ సభ్యులతో కలిసి ఆయన కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో గురుకుల పాఠశాలలు, అంగన్వాడీలు, రేషన్ దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు ఆర్డీవో, తహసిల్దార్ ఎంపీడీవోలు స్వాగతం స్వాగతం పలికారు అనంతరం అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.

# వివాహ శుభకార్యానికి హాజరై ఆశీర్వదించిన గండ్ర దంపతులు

**భూపాలపల్లి, వుదయం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం లోని గొర్ల వీడు గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు దేశెట్టి సారంగపాణి రజిత ప్రథమ పుత్రిక సాత్విక ప్రశాంత్ వివాహము ఇల్లందు క్లబ్ భూపాలపల్లిలో జరుగగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గౌరవ గండ్ర వెంకట రమణారెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,బి ఆర్ ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.వారి వెంట మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండల రవీందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మండల విద్యాసాగర్ రెడ్డి,లంబాడ తండా సర్పంచ్ నంగావత్ రాజ్ కుమార్, గుడాడుపల్లి మాజీ సర్పంచ్ ఉడుత లక్ష్మి ఐలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, లంబడి తండా గ్రామ కమిటీ అధ్యక్షులు బానోతు రాములు, జిల్లా నాయకులు పింగళి రవీందర్ రెడ్డి,పినగాని నరసయ్య, ధరణి రమణాచారి, బోనగాని రమేష్ గౌడ్, మండల సమ్మి రెడ్డి, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్లు కౌటం లక్ష్మయ్య, గౌడ మహేష్,వార్డు మెంబర్లు ఐలాపురం లింగాచారి, మహమ్మద్ సలీం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నకిరేకల్, వుదయం:**

మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వేషధారణలు వేసుకొని పాత్రలు పోషించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి.ప్రభాకర్, ఎల్.నగేష్, టి.నర్సింహమూర్తి, జి.కల్పన పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్-కోదాడ నియోజకవర్గాల్లో R&B రహదారులకు మహర్దశ 49 కి.మీ సింగిల్ రోడ్లు డబుల్ రోడ్లుగా.. రూ.130 కోట్లు మంజూరు



**సూర్యాపేట, వుదయం**

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సింగిల్ లైన్‌గా ఉన్న సుమారు 49.10 కిలోమీటర్ల రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా మార్చేందుకు రూ.130 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం మార్చి 5న ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేసిన కృషి ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని అధికారులు తెలి పారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.62 కోట్లతో 26.50 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్లు నిర్మించనున్నారు. దీంతో సుమారు 15 గ్రామా లకు రాకపోకలు సులభం కాను న్నాయి. అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో రూ.68 కోట్లతో 22.60 కిలోమీటర్ల మేర రహదారులు విస్తరణకు పాలనాపరమైన అనుమతులు లభించాయి. దీనివల్ల 9 గ్రామాల ప్రజ లకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో చింతలపాలెం–కిస్టాపురం, రామలక్ష్మిపురం – హుజూర్‌నగర్ బైపాస్, అమరవరం–కొత్తతండ, గుడుగుంట్లపాలెం–ఎల్లాపురం రహదారు లు డబుల్ లైన్లుగా మారనున్నాయి. కోదాడ నియోజకవర్గంలో కోదాడ–అనంతగిరి, NH9–నేలమర్రి, కాపు గల్లు – టదోరకుంట రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు తక్షణమే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

# శివాజీ జయంతి ర్యాలీపై సుమోటో కేసులు అన్యాయం

**భూపాలపల్లి, వుదయం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీకి సంబంధించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడాన్ని టీ ఆర్పిమొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ పటేల్ తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 19న హనుమాన్ దేవాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా శాంతియుతంగా నిర్వహించిన శోభాయాత్రపై కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. మున్నూరు కాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సామాజిక వర్గం తరపున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటే.. యాక్షన్ ప్లాన్ అమలు కీలకం!

**సంగారెడ్డి, వుదయం**

క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అమలు కీలకమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మెదక్ కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆమె అన్నారు. ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామిప్రజా పాలన – ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల్లో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు పేద ప్రజలకు అందే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు.అధికారులు గ్రామాల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కార్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నకిరేకల్ రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**నకిరేకల్, వుదయం:**



తెలంగాణ రైతు సంఘం నకిరేకల్ మండల నూతన కమిటిని శుక్రవారం 18 మంది తో ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షులు గా గింజల లక్ష్మి, కార్యదర్శిగా ఆకుల భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా జిల్లా ఉపేందర్, తడిసిన శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా కర్నె పరమప్ప, కోశాదికారిగా గురిజ స్వరూప ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి ఆకుల భాస్కర్ మాట్లాడుతూ మండలం లో రైతులు తీవ్రమైన కరెంటు కోత సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పొలాలు సరిగా పారక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరు గాలం శ్రమించి రైతు వ్యవసాయం చేస్తుంటే ప్రభుత్వాలు రైతులను ఎరువుల కోసం యాప్ ను ఏర్పాటు చేసి గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. తక్షణమే యూరియా యాప్ ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నూతన కమిటి సభ్యులు మర్రి ఎల్లయ్య, సాబాదు భిక్షం రెడ్డి, చనగాని భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమన్వయ కమిటీ అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి

**చేవెళ్ల, మార్చి 6: (వుదయం):**
హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో మాదిగ కోఆర్డినేషన్ ఎంప్లాయిస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి గత 20 సంవత్సరాలుగా తాను తన వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. మాదిగల హక్కుల కోసం పోరాడటంలో మహాభారతంలోని కర్ణుడు తనకు ఆదర్శమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల సమయంలో ఈ అంశంపై మాట్లాడినందుకు తనను శాసనసభ నుంచి బయటకు పంపించినా కూడా పోరాటాన్ని ఆపలేదని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇది తనకు జీవితాంతం తృప్తిని ఇచ్చే అంశమని అన్నారు. పేదలకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్న సమయంలో కొన్ని శక్తులు వెనుక నుంచి దాడులు చేస్తున్నాయని, అటువంటి సందర్భాల్లో మాదిగ సోదరులు రక్షణగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ అడ్లూరు లక్ష్మణ్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి ,వేముల వీరేశం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రొఫెసర్ ఖాసీం,పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల మార్చి 06 (వుదయం ప్రతినిధి)**
ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత నిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిలిస్తే దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వానాకాలం ప్రారంభానికి ముందే నీళ్లు నిలిచే ప్రదేశాలను గుర్తించి సమస్యను పరిష్కరించాలన్నారు. మురుగు కాలువలతోపాటు రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే మురుగు సమస్యకు పరిష్కారం లభించడమే కాక భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ ప్రత్యేక డ్రైవ్ కింద పరిష్కరించేందుకు సంబంధించిన శాఖల అధికారులు కార్యాచరణలతో ముందుకెళ్లాలని అన్నారు. మార్చి నెల ముగిసే లోగా ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వసూలు చేయాల్సిన పన్నులపై దృష్టి సారిస్తే ఆయా మున్సిపాలిటీలకు, గ్రామపంచాయతీలకు మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, పల్లె దవాఖాన పరిసరాలను గ్రామస్తులతో కలిసి అధికారులు శుభ్రం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని గ్రామ పంచాయతీలతో పాటు పట్టణాల్లో సైతం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**ఖానాపురం, మార్చి 6 (వుదయం ప్రతినిధి):**
మండలంలోని చిలకమ్మాతండా గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోతు ఈర్యశారద దంపతుల కుమారుడి వివాహానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యధ్ల జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు బానోతు నజీర్ పావని దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధరావత్ మంజులదేవేందర్, జాడి అచ్యుతం, భూక్య భానుప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు జగన్, నాయకులు కందుల సాంబయ్య, కూస మునేందర్, ఎర్ర వరదరాజు, పెండ్లి రాజు, లాకావత్ రవి, ధరావత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, మార్చి 6 (వుదయం ప్రతినిధి) ;**
కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలనే ఉద్దేశంతో జిల్లాలో ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల మంచి పురోగతి సాధించామని అన్నారు. పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితి గతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కారులు పిఎం. షేక్ మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవం







**నాగర్ కర్నూల్ మార్చి 06 (వుదయం ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా దంత వైద్య సేవలు అందిస్తున్నానని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర ఎంతో కీలకమని, గుండె, ప్రేగు తదితర శస్త్రచికిత్సలు చేయడానికి ముందు కూడా దంత వైద్యుల సూచనలు తీసుకోవడం అవసరమని చెప్పారు.నవజాత శిశువుల్లో వచ్చే పండ్ల సమస్యలను తొలగించడంలో దంత వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నోటిలో పళ్లు ఆరోగ్యంగా ఉంటే శరీర ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిబిరంలో స్వయంగా రోగులను పరీక్షించి దంత వైద్య సేవలు అందించారు. అనంతరం ఆసుపత్రి వైద్యుల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమాదేవి, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, దంత విభాగాధిపతి డాక్టర్ శైలజ, సివిల్ సర్జన్ ఆర్.ఏం.ఓ. డాక్టర్ రవిశంకర్, దంత వైద్యులు డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రోహిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

**హనుమకొండ, మార్చి 06 (వుదయం ప్రతినిధి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ హౌసింగ్ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళీ నాయక్, దొంతి మాధవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**
మండలం ఉప్పరపల్లి X రోడ్ కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి కుమారుడి వివాహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, లేతకుల రంగారెడ్డి, గజ్జవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పాడుబడి ఉన్న ఇంటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 06 (వుదయం జిల్లా ప్రతినిధి):**
నిరుపయోగంగా పాడుబడి ఉన్న ఇంటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు శుక్రవారం గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభలో వినతి పత్రాన్ని అందించారు మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డు లో గత కొన్ని సంవత్సరాలుగా ఓ ఇల్లు నిరుపయోగంగా పాడుబడి ఉండడంతో ఆ ఇంటిలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని అదే కాక ఇంటి ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉందని ఆ ప్రదేశంలో పందులు నివసిస్తున్నాయని ఆ ఇంటి ప్రదేశంలో నుండి పాములు తేళ్లు విష సర్పాలు తిరుగుతున్నాయని చెత్తాచెదారం వల్ల విపరీతమైన దోమలు పెరుగుతున్నాయని దానితో అనారోగ్య బారిన పడుతున్నామని ఆ ఇల్లు కాలనీలో నిరుపయోగంగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజల సమస్యలను దృష్టితో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని 12వ వార్డులోని ప్రజలు గ్రామపంచాయతీలో గ్రామ సభలో వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో 12వ వార్డు నివాసితులు సిరంగి రవీందర్, తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.


Cell: 9441129918

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- 99 రోజుల కార్యాచరణతో ముందుకు సాగాలి.
- కార్యక్రమ 10 థీమ్స్ బాగున్నాయి.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

**నాగర్ కర్నూల్, మార్చి 06 (వుదయం ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో సూచించిన 10 థీమ్స్ చాలా బాగున్నాయని మంత్రి కితాబునిచ్చారు. 99 రోజుల కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలనీ ఆయన సూచించారు.
గ్రామ సభల్లో తాగునీటి సమస్య ను ప్రజలు ప్రస్తావించే అవకాశం ఉందని, తాగునీటి సమస్యను ముందస్తుగా పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు పై జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ..
మూడో విడత నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12 న జరిగే ప్రజా ప్రతినిధుల శిక్షణ చాలా ముఖ్యం అన్నారు.కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొద్దని చెప్పారు.ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు.గ్రామ సభల్లో ఎక్కువ ఏ ఏ దరఖాస్తులు వస్తాయో అధికారులు అంచనా వేయాలన్నారు. ఈ రెండున్నర ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామ సభల్లో వెల్లడించాలనీ ఆయన తెలిపారు. లబ్ధిదారుల జాబితా, నోడల్ అధికారుల జాబితా , దరఖాస్తుల వివరాలను అధికారులు మంత్రులు, ఎమ్మెల్యే లకు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్ పనులు ఏం ఉన్నాయో కనీస సమాచారం ఉండాలన్నారు. పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం అన్నారు.46 లక్షల మంది మహిళల కు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఏ రాష్ట్రంలో ఇవ్వని పథకాలు మన రాష్ట్రంలో ఇస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎక్కువ శాతం మహిళలను భాగస్వాములను చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్య శాఖ తనదేనని, ఒక రోజంతా శాఖపై సమీక్ష చేస్తా అని ఆయన చెప్పారు. ఐదు జిల్లాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఒక్కో రోజు తాను పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నాయని, 99 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు.ముఖ్యమంత్రి కూడా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నోడల్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. 15 రోజులకోసారి ఒక థీమ్ పై సమీక్ష చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అటవీ పోడు భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, అటవీ భూముల సమస్య ఒక్క పాలమూరు జిల్లాలోనే కాదు రాష్ట్రమంతట నెలకొందని ఆయన తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాలు నిర్వహించేలా చూస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు నిర్వహించనున్నట్లు ,మొదటి రోజు నుండి చివరి వరకు అదే ఉత్సాహంతో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించటం ఇదే మొదటిసారి అనిజిల్లా కలెక్టర్ లు,అధికారులు చొరవ తీసుకొని కార్యక్రమను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తే నిరాకరించకుండా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెన్షన్లపై త్వరలో నిర్ణయం తీసుకోనుందని తెలిపారు.రాష్ట్రంలో 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం చేపడుతున్నదని తెలిపారు,.
మహిళలను,ప్రజలను భాగస్వామ్యులు చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.వేసవి లో త్రాగు నీటి సమస్య,తొలకరి లో మొక్కలు నాటే ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం పై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కలిగించాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలోని 20 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల అమలు కార్యచరణను కలెక్టర్ మంత్రుకి వివరించారు. జిల్లాలో ఇప్పటికే చేపట్టిన అవగాహన శిక్షణా తరగతులు నిర్వహించాల్సిన పనులు తదితర వివరాలను కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.
జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పనులు చేపడతామని తెలిపారు.

**అంతకు ముందు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ...**
గత పది సంవత్సరాలు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 20 మున్సిపాలిటీలు ఉన్నందున రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని, వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు-ఉపాధ్యాయుల నిష్పత్తిని పరిశీలించి, ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని ఆయన అన్నారు.
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ఉన్న ప్రతి అంశానికి సంబంధించి సరైన ప్రచారం నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో పేర్కొన్న పది థీములు మంచి అంశాలే అని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరిపితే కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు.ఈ నెల 12వ తేదీన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంచి కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులకు పరిపాలనా విధానాలపై సరైన అవగాహన కలిగి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు.మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించి భాగస్వామ్యం కల్పించాలని అధికారులను కోరారు. అలాగే ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల సమస్యలు వంటి అంశాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ పథకం అమలు చేసినా అది ఎమ్మెల్యేల అవగాహనతోనే అమలు చేయాలని, తద్వారా తమ సూచనలు ఇవ్వడం, అవసరమైతే ప్రజల అభిప్రాయాల ఆధారంగా సవరణలు చేయడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే సీజీజీ (CGG) మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. ప్రజా పాలన - ప్రగతి నివేదికను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సరైన సమాచారంతో అమలు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యం, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతో మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. అయితే గ్రామాల్లో కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కొన్ని ఇళ్లు L2, L3 రిజెక్షన్ల కారణంగా నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు ఈ అంశాన్ని సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రోడ్డు భద్రత విషయాన్ని ప్రస్తావిస్తూ ఆటోరిక్షాల్లో అధికంగా ప్రయాణికులను ఎక్కించడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందువల్ల ఆర్టీఏ అధికారులు ఆటోరిక్షాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఓవర్‌లోడింగ్‌ను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులు చిన్న చిన్న అడవి భూభాగాలు అడ్డుగా రావడం వల్ల అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. దీని కారణంగా వనపర్తి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సమస్య పరిష్కారానికి అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులు కలిసి సంయుక్త సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ని కోరారు. అలా చేస్తే ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగంగా అమలు అవుతాయని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.
సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ
గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చురుకుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన కొన్ని భూ సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, రైతులు, భూ యజమానులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
అలాగే గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సమస్యలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో ప్రస్తుతం తాగునీరు రెండు, మూడు రోజులకోసారి మాత్రమే సరఫరా అవుతుందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని దెబ్బతిన్న పైపులను మరమ్మతు చేయడం, సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం ద్వారా గ్రామాల్లో నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించాలని ఆయన అన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో అనేక అర్హులైన లబ్ధిదారులు ఇళ్లకు నోచుకోకుండా ఉన్నారని పేర్కొంటూ, అటువంటి కేసులను అధికారులు సమీక్షించి అర్హులైన వారికి ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మైనారిటీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కచ్చితంగా సమర్థవంతంగా అమలవ్వాలని తెలిపారు. ఈ పథకాల అమలుపై సమీక్ష చేసేందుకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు.ప్రత్యేకంగా నారాయణపేట, గద్వాల్ జిల్లాలలోని మైనారిటీ లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో అనేక మంది అర్హులైన మైనారిటీ యువకులు ఇప్పటికీ ప్రభుత్వ సహాయం పొందకుండా ఉన్నారని చెప్పారు. స్వయం ఉపాధి కోసం అందించాల్సిన కుట్టు యంత్రాలు, పనిముట్లు, ఇతర సాధనాలు చాలా మందికి అందలేదని ఆయన చెప్పారు.అదే విధంగా మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా నూతన మరియు వినూత్న పథకాలను రూపొందించి అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో పోడు భూములను సాగు చేస్తున్న రైతులు అభివృద్ధి కార్యక్రమాల నుండి దూరం కాకుండా ఉండేందుకు అటవీ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అటవీ ప్రాంతాల్లో పోడు భూములను సాగు చేస్తున్న రైతులు వ్యవసాయం చేయడానికి అటవీ శాఖ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కారణంగా ఇందిరా సౌర గిరి జల వికాసం కార్యక్రమం అమలులో కూడా ఆలస్యం జరుగుతోందని తెలిపారు.పోడు భూముల్లో హార్టికల్చర్ పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు మంచి లాభం కలుగుతుందని, అదే సమయంలో అటవీ శాఖకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల కోసం అమలు చేయాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు పునరావాసం పేరుతో అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రజాప్రతినిధులను కూడా కలుపుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అలా చేస్తే అవసరమైన వారికి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని ఆయన తెలిపారు.తెలంగాణలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన 5 లక్షలకుపైగా విద్యార్థులు వివిధ క్రీడలు, ఆటలు మరియు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభ కనబర్చిన అనేక మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం త్వరలోనే ప్రతి గ్రామపంచాయతీకి రూ.45,000 విలువైన స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 12,700 గ్రామపంచాయతీలకు ఈ కిట్లు అందించనున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో ఆటలకు సంబంధించిన కిట్లు మరియు మ్యాట్లకు ఎక్కువ డిమాండ్ వచ్చిందని వెల్లడించారు.
అదేవిధంగా ప్రతి జిల్లాకు ఒక్కోటి చొప్పున 33 స్పోర్ట్స్ కిట్లు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కిట్లు మ్యాట్లు జిల్లా క్రీడాధికారుల ద్వారా ఉచితంగా పంపిణీ చేయబడతాయని, అయితే లబ్ధిదారులు రవాణా ఖర్చు మాత్రమే భరించాల్సి ఉంటుంది అని వివరించారు. గ్రామపంచాయతీలలో క్రీడల మైదానాల పరిస్థితి గురించి ఆయన వివరించారు. అనేక గ్రామాలలో క్రీడా మైదానాలు లేకపోవడం, ఉన్న చోట్ల కూడా ఒకటి నుంచి ఒకటిన్నర ఎకరాల మాత్రమే విస్తీర్ణం ఉండడం వల్ల క్రీడా అభివృద్ధి సక్రమంగా జరగడం లేదన్నారు. అందువల్ల ప్రతి పల్లె క్రీడా ప్రాంగణానికి కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలా చేస్తే గ్రామస్థాయిలో క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.
అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ప్రచార పోస్టర్ లు, టీ షర్ట్ లను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్ల తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, ఫణీంద్ర రెడ్డి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, , మహబూబ్‌నగర్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు మల్లు నర్సింహ్మారెడ్డి, వార్ల విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఆయా జిల్లాల ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్ లుడి ఆర్ డి ఓ లు, డిపివోలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



